## 108,102 వాహనాల తనిఖీ



**జోగిపేట, జూన్ 25, ప్రభాతవార్త:** జోగిపేటలోని ఏరియా ఆసుపత్రిలో 108,102 అత్యవసర వాహనాలను జివికె సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జనార్ధన్ తనిఖీచేశారు. వాహనాల కండీషన్ పరిశీలిం చిన ఆయన వాహనాలలో క్షతగాత్రుల జాబితాను,బాలింతల వివరాలు, రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించ డానికి ఉపయోగకరమైన ఈ వాహనాల్లోగల వైద్య పరికరాలను, ఆక్సి జన్‌ను పరశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటివల్ల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. వాహనాలకు చెందిన సిబ్బంది సాయిబాబ, క్రిష్ణమూర్తిలను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

**హుస్నాబాద్ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీసివి రామణ్ ఇంగ్లీష్ మీడియంలో పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని అవాంఛనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విదేంచే శిక్షలు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు అభద్రతాబావానికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. వారికి ఎవరి వల్ల ఇబ్బంది కలిగినా ఏవిధంగా వ్యవహరించాలో తెలిపారు. తనతో కాదు అనుకున్నప్పుడు ఎమర్జెన్సీ నంబర్ 100ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ అధ్యక్షుడు మురళిమోహన్, న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ అసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని ఏరియా అసుప్రతిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి డాక్టర్‌ను అదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా అసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేసి అసుపత్రిలోని అన్ని వైద్య విభాగాల గదులను, వైద్య పరికరాలను పరిశీలించి పనితీరున తెలుసు కున్నారు. అసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలపై అరా తీశారు. ప్రభుత్వ ప్రాంతీయ అసుపత్రిలో అన్నిరకాల అత్యాధునిక వైద్య సేవలు ఉచితంగా పేదలకు అందిస్తున్నారని ప్రైవేటు అసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ అసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలు చేయాలన్నారు. అసుపత్రిలో శానిటేషన్ పనులు చాల ముఖ్యమని శానిటేషన్ కార య్రక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అరోగ్యశ్రీ కౌంటర్ ప్రజలకు అందబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏ ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా వైద్య సేవలు అందించాలని అదేశించారు. అయన వెంట అసుపత్రి సూపరింటెండెట్ కిషోర్‌కుమార్, అర్ఎం సదానందం, అయావిభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



మాజీ సిఎం కేసిఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, జూన్ 25, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మంగళవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగ కలుసు కున్నారు. ఎర్రవల్లిలోని కేసిఆర్‌కు చెందిన ఫాం హౌజ్‌లో భూపాల్‌రెడ్డి మాజీ సిఎం కేసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, నాయకులు దస్తగిరి ఉన్నారు.

## మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు

### సిద్దిపేట సిపి అనురాధ



గంజాయిని కాల్చివేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, జూన్ 25, ప్రభాతవార్త :** గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై జిల్లాలో ప్రత్యేక టీమ్స్‌తో నిఘా ఏర్పాటుచేసినట్లు సిద్ది పేట సీపీ డా॥అనురాధ తెలిపారు. సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీసుస్టేషన్‌లో 2023-24 సంవత్సరంలో నమోదైన 14 కేసులలో గంజాయి పట్టుకున్నారు. సీపీ డా॥అనురాధ ఆధ్వర్యంలో గంజాయి డిస్ట్రయ్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు అడిష నల్ డీసీపీ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో పోలీసు కమిషనరేట్ పరిధిలో 14 కేసులలో 394 కిలోల గంజాయిని మంగళ వారం మండల పరిధిలోని మాచాపూర్ శివారులోని ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వేస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో ఇన్సులేటర్ డిస్ట్రయ్ కాల్చివేశారు. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ ప్రత్యేక డాగ్స్‌తో బ్లాక్‌స్పాట్స్‌వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడితే కటుంబాలు,జీవితాలు నాశనం అవుతాయ న్నారు. అన్‌లైన్‌లో ఇంటికి ఏవైనా పార్సల్స్‌వస్తే తల్లిదండ్రులు వాటిపై నిఘా పెట్టాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు, సీఐలు గురుస్వామి,శ్రీనివాస్, ఉపేందర్, శ్రీను, విద్యాసాగర్, శ్రీను, పూర్ణచంద్రర్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, మహేష్, తిరుపతి, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన లీడ్ బ్యాంక్ మేనేజర్

**సిద్దిపేట అర్బన్, జూన్ 25,ప్రభాతవార్త:** జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ గా నూతనంగా బి.హరిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. దుద్దెడ యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా పని చేసిన హరిబాబు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఇక్కడ లీడ్ బ్యాంకు మేనేజర్‌గా పని చేసిన ఎం.సత్యజిత్ బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ వికాస్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని కలిసి పూల మొక్కను అందిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు

# ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రేగోడ్, జూన్ 25, ప్రభాతవార్త:** ధరణి సమస్య లను ప్రత్యేక డ్రైవ్ ద్వారా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం రోగోడ్‌లోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డులను పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేగోడ్ మండలంలో 110 ధరణి దరఖాస్తులకు గాను 100 దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నాయని, 10 పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ కార్యాలయ సిబ్బందిని కలెక్టర్ అభినం దించారు. ధరణిలో కొన్ని మాడ్యూల్స్ తహసీల్దార్ స్థాయిలో మరికొన్ని ఆర్‌డిఓ స్థాయిలో ఉంటాయని, పేరు మార్పు, ఎక్స్‌టెంట్ కరక్షన్, కోర్టు కేసు పిపిబి పట్టా ల్యాండ్స్ గవర్నమెంట్, ల్యాండ్ సంబంధిత విషయాలలో ప్రణాళిక బద్దంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ప్రజలు ప్రజావాణిలో కుటుంబ కలహాలు, కోర్టు కేసుల సమ స్యలు, మూడు, నాలుగు సంవత్సరాల ఆస్తి తగాదాలు లాంటివి దరఖాస్తులు చేస్తున్నారని, అలాంటివి సివిల్ కోర్టులో ధరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలమణి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



తహసీల్ కార్యాలంలో ధరణి ధరఖాస్తులను పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

### బాలికల విద్యను బలోపేతం చేయాలి...

**రేగోడ్, జూన్ 25,ప్రభాతవార్త:** బాలికల విద్యను బలోపేతం చేయడమే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేసిబివి) లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం రేగోడ్‌లోని కేజిబివిని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న బోధనా విధానాన్ని, మెనూను పరిశీ లించారు. పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని స్టోర్ రూంను పరిశీలించి స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిను లకు నాణ్యమైన పోషక విలువలుగల ఆహారం అం దించాలని ఆదేశించారు. సమాజంలో వెనుక బడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్యను అందిం చేందుకు బోర్డింగ్ సౌకార్యలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలన ప్రారంభించినట్లు గుర్తు చేశారు. విద్యార్థినులు క్రమ శిక్షణతో విద్యను ఆర్జించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.



వేం నరేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటాం

### -ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 25 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పూర్తిస్థాయిలో పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నామినేటెడ్ పదువల విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి వారి దృష్టికి తీసుకెళ్ళారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎవరికి అన్యాయం జరగనివ్వబోమని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీస్తామని, నామినేటెడ్ పదవుల్లో అందరికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. గజ్వేల్‌లో జరుగుతున్న పరిణామాలపై రిపోర్టు సేకరించి అధిష్టానంకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, గోపాల్‌రావు, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ములుగు మండల అధ్య క్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె కృపానందం, వర్గల్ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, విజయ్‌కుమార్, రాచకొండ ప్రశాంత్, వడ్లకొండ రవీందర్, బాలయ్యగారి రాజు, భాస్కర్, సయ్యద్ బాబా, తిరుపతి, మేదిని రామలింగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ఘనంగా సంకష్ట చతుర్థి పూజలు

**గజ్వేల్, జూన్ 25 (ప్రభాతవార్త):** అంగారక సంకష్ట చతుర్థి సందర్భంగా మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని విఘ్నేశ్వర మందిరంలో ఘనంగా పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున విఘ్నేశ్వరున్ని అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రొద్దుటూరి రవీందర్, నాగరాణి, ప్రొద్దుటూరి వెంకటేష్, అనూషల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నెలా విఘ్నేశ్వరునికి సంకష్ట చతుర్థి సందర్భంగా పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందాసు ఇందిర, మామిడి సురేష్‌గౌడ్, చంద సందీప్, రమేష్, ప్రొద్దుటూరి నారాయణ, అమరాది ప్రభాకర్, మామిడి శైలజ, మామిడి లక్ష్మి, కుర్రె లక్ష్మి, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.



విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు



మెదక్ ఎంపి రఘునందన్‌రావును కలిసి శుబాకాంక్షలు తెలుపుతున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్, అర్విందా వాల్దాస్ తదితరులు

## ఢిల్లీలో మెదక్ ఎంపిని కలిసిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్ జూన్ 25. ప్రభాతవార్త :** ఢిల్లీలో మెదక్ ఎంపి రఘునందన్ రావును బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెవైఎం రాష్ట్ర నాయ కులు ఆర్వింద్ వాల్దాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కళిశారు.ఈ మేరకు మెదక్ ఎంపిగా రఘునందన్‌రావు ఢిల్లీ పార్లమెంట్‌లో మెదక్ ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారు ఎంపి రఘునందన్‌రావును కలిసి శాలూవా తో సన్మానించారు.మెదక్ ఎంపిగా ప్రమాణ స్వీకారం చేయగానే ఆయనను కలిసినందులకు ఆనందంగా ఉందని అదేవిదంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంపి రఘునందన్‌రావు హామాంలో ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నా ఆశాబావాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెవైఎం రాష్టనాయకులు ఆర్విందా వాల్దాస్ లు వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొపన్నారు.

## నేడు రైతులకు నిమ్జ్ చెక్కుల పంపిణీ

### -హాజరుకానున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**ఝరాసంగం, జూన్ 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వాసవీ కళ్యాణ మండపంలో ఈ నెల 26వ తారీఖున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా నిమ్జ్ భూ బాధితులకు నిమ్జ్ చెక్కులు పంపిణి చేయనున్నట్లు మండల అధికారులు తెలిపారు. ఉదయం 11.45 నిమిషాకలు చెక్కుల పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని వారు పేర్కొన్నారు. లేబర్ అధికారి స్థానికంగా ఉండాలి....

## ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

**కొల్చారం, జూన్25 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మంగళవారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడులు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీలకంఠంలు హాజ రయ్యారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేస్తున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### టిఎన్‌జివో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

**సంగారెడ్డి బ్యూరో, జూన్25 ప్రభాతవార్త:**

ఉద్యోగుల అన్నిరకాల సమస్యలు వెంటనే పరిష్క రించాలని, అదే క్రమంలో మెదక్ జిల్లా అభివృద్ధిని కాంక్షించాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా ఆర్థిక, ఆర్థికేతర అనేక రకాల సమ స్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే బాధ్యత నూతన ప్రభుత్వంపై ఉందని, ఉద్యోగ సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లోఉన్న మూడు విడతల కరువ భత్యం నూతన ప్రభుత్వంలో ఒక కరువు భత్యం మొత్తం నాలుగు విడుతల కరువు భత్యం విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఫిట్‌మెంట్ ప్రకటిం చాలని, శరతులతో కారుణ్య నియామకాలు పొందిన టైపిస్ ఉద్యోగులను రైగ్యులరైజ్ చేయాలని, మెదక్ జిల్లాను చార్మినార్‌జోన్‌లో చేర్చాలని, నీటి పారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం ఛీఫ్ ఇంజ నీర్ సంగారెడ్డి కార్యాలయానికి మార్చాలని, సిద్దిపేట జిల్లాకు తరలించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటివ్ కార్యా లయాన్ని తిరిగి వెనక్కి తీసుకురావాలని తదితర డిమాండ్‌లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు. ఉద్యోగుల సమస్యల తోపాటు మెదక్‌జిల్లా ప్రజల సంక్షేమంలో మమేకమై వారి ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా సమస్యలు కూడా తమ బాధ్యతగా భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఏకైక సంఘం టీఎన్జీవో అని సంఘ గౌరవాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహా అధ్యక్షులు ఎండి. ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఎండి ఫజులుద్దీన్, కోటి రఘనాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు, చీరంజీవాచార్యులు, పంపరి శివాజీ, రాధా, ఆర్గ నైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు దోమ, మెదక్, ఏడుపాయల వనదుర్గ, నర్సాపూర్, చేగుంట, రామాయంపేట యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు ఆరెల్ల రామాగౌడ్, సూర్య శ్రీనివాస్, శేషాచారి, అశోక్‌రెడ్డి, నిఖిల్ శ్రీనివాస్, నీటి పారుదల శాఖ ఫోరం కార్యదర్శి శ్రీహర్ష, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్, సరస్వతి తదితరుల ఉద్యోగులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న దొంత నరేందర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ జీవనోపాదులను పెంపొందించే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలు గరిష్టంగా లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి పాలసీ ద్వారా 2024-25 అర్థిక సంవత్సరంలో 15185 యూనిట్లతో 18788 మంది ఎస్‌జిహెచ్ సభ్యులకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిది, ఎంఎస్ ద్వారా రూ.189 కోట్ల 12 లక్షలతో లబ్ది చేకూర్చేందుకు నిర్ణయించడం జరిగింద న్నారు. ఎస్‌జిహెచ్ మహిళలకు పాడి గేదలు, అవులు, పెరటి కోళ్ళు, పౌల్ట్రీ మదర్ యూనిట్, మొబైల్ ఫిష్, రిటైల్ అవుట్లెట్, మిల్క్ పార్లర్, కష్టం హేరింగ్ సెంటర్స్, మీ సేవ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, మిల్క్ పార్లర్స్, స్టిచ్చింగ్ సెంటర్స్,ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఎంఎస్ క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ సోలార్ యూనిట్స్ అందించటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. యూనిట్లు విజయవంతంగా నడిచి మహిళా సంఘాలకు అధిక లాభాలను అదించిపెట్టేలా యూనిట్ల ఎంపిక జరిగేటప్పుడు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ఎంపిక చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలి

### ఎబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శశికాంత్



మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 25, ప్రభాతవార్త :** ఈనెల 26 బుధవారం పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శశికాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదన్నారు. అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదని తెలిపారు. కాగా విద్యాసంస్థలు మొదలై 15 రోజులు కావస్తున్నా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను నడిపిస్తున్నారని చెప్పారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం విద్యారంగం మీద చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తం గా బుధవారం ఏబీవీపీ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగింద న్నారు. ప్రతి ఒక్క విద్యా సంస్థ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్, నగర కార్యదర్శి శివ, నాయకులు సంపత్, సాయి పాల్గొన్నారు.

**మెదక్‌లో...**

**మెదక్ మున్సిపాలిటీ, జూన్25 ప్రభాతవార్త:** ఏబీవీపీ రాష్ట్ర శాఖ జూన్ 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిం దని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపై నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక, సరిపడ ఉపాధ్యాయులు లేక నానా అవస్థలు పడుతుంటే, మరో వైపు కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్నా పట్టించుకోని ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామని హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటుందన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు బంద్‌కు సహకరించి, బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ సీజ్

**చేర్యాల (దూల్మిట్ట),జూన్ 25,ప్రభాతవార్త :** అక్రమంగా నిల్వచేసి ఉంచిన 150 ట్రాక్టర్ల ఇసుక డంపులను చేర్యాల సిఐ మద్దూరు పోలీసు లతో కలిసి సీజ్‌చేశారు. దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో మోయ తుమ్మెద వాగులో నుండి కొంత మంది ట్రాక్టర్ యజమానులు గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను డంపుచేసి వారికి అనుకూల సమయం లో తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని సుమారు 12 ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని దూల్మిట్ట తహసీల్దార్‌కు అప్పగించినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన చట్టవ్యతిరేకకార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.



ఇసుక డంపులను చూపిస్తున్న పోలీసులు

## వీధి కుక్కలను బ్లూక్రాస్ సొసైటీకి అప్పగింత

**దుండిగల్, జూన్ 25 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం మల్లంపేటని వివిధ కాలనీల్లో గల వీధి కుక్కలను మంగళవారం బ్లూక్రాస్ సొసైటీ సభ్యులకు అప్పగించారు. బ్లూక్రాస్ సంస్థ వారు వీధికుక్కలకు కు.ని ఆపరేషన్లు చేయడం తో పాటు యాంటి రేబీస్ టీకాలను వేసి వదిలిపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా కమీషనర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేస్తున్న వీధికుక్కల నివారణలో భాగంగా బ్లూక్రాస్ సొసైటీతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సరియైన ఆహారం, నీరు లేక కుక్కలు వింతగా ప్రవర్తిస్తాయని, వాటికి కావాల్సి న ఆహారం, నీరు పిల్లలు తిరగని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.

**సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**దుండిగల్, జూన్ 25 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కా రామే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్‌రాజు పేర్కొన్నారు. కుత్బుల్లా పూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాల ద్వారా కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధితశాఖ అధికా రులతో మాట్లాడి వీలైనంత త్వరితంగా సమస్యలు పరిష్క రిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే సత్యంను కలిసిన కోదండరామ్



ఎమ్మెల్యే సత్యంతో కోదండరామ్

**అల్వాల్, జూన్ 25 ప్రభాతవార్త:**

చొప్పదండి ఎమ్మెల్యే సత్యంను మంగళవారం టిజెఎస్ వ్యవస్థా పక అధ్యక్షుడు ఆచార్య కోదండరామ్ కలిసి తన సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే భార్య ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. అల్వాల్‌లోని ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన కోదండరామ్ ధైర్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అల్వాల్ జెఎసి నేత సురేందర్ రెడ్డి టిజెఎస్ నేతలు దాయకర్ పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి



బస్తీలలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్, వడ్డెరబస్తీ ప్రాంతాలలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ పనులు మంజూరు అయ్యా యని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంతుగౌడ్, మధుసూధన్‌గౌడ్, మధు, ఎన్ను శంకర్, రమేష్ రెడ్డితో పాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్‌లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి

### -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 25, ప్రభాతవార్త**

బాలానగర్ డివిజన్‌లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పలువురు కాలనీ వాసులు పలు సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ, వాటర్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, డ్రేనేజీ, మంచినీళ్లు, శానిటేషన్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా ఇందిరానగర్‌లోని అంబేద్కర్ భవనం త్వరగా పూర్తి చేసి ఈనెలలోపే ప్రారంభోత్సవం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఇందిరానగర్‌లోని ప్రతి ఒక్కరు ఉచిత మంచి నీటి కనెక్షన్‌కు దరఖాస్తు పెట్టుకోవాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వాసులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు



కెసిఆర్‌తో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 25, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ని ఎర్రవెల్లిలోని వారి నివాసంలో మంగళవారం మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు టి.హరీష్‌రావు, అరికెపూడి గాంధీ, వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపినాథ్, కేపీ వివేకానంద, ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు కెసిఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

**ఘనంగా కట్ట మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు..**

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 25, ప్రభాతవార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్‌లో ఉన్న కట్టమైసమ్మ అమ్మవారి 17వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలకు డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, జగద్గిరి గుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ ఇతర నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, ఆంజనేయులు, దేవాలయ ప్రెసిడెంట్ ఎర్ర లక్ష్మయ్య, పల్లపు బాబు, బీంరాజ్, రాంబాబు, సురేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# దైవ సన్నిధానం నుండి స్వామి స్వరూపానంద ఔట్ ?

**-త్వరలో సీఎం రేవంత్‌ను కలవనున్న సినీ పెద్దలు..**

**-నటుడు మురళీమోహన్ నేతృత్వంలో ప్రత్యామ్నాయ ఆలోచనలు..**

**-ఫిలింనగర్‌లో ఇపుడిదే హాట్ టాపిక్..**



**పంజగుట్ట(ప్రభాతవార్త):**

హైదరాబాద్ నడిబొడ్డున ఫిలింనగర్‌లో సినిమా పెద్దలు అందరూ కలసి ఫిలిం నగర్ దైవసన్నిధానం పేరుతో ఉమ్మడి రాష్ట్రం చివరిలో దేవాలయాన్ని నిర్మించా రు. సినిమా జనాల సంఘం ఆధ్వర్యంలో ఫిలింనగర్ లో నిర్మించిన ఆలయాల సముదాయం) దైవసన్నిధానం నిర్మాత విబి రాజేంద్రప్రసాద్ ( నటుడు జగపతి బాబు తండ్రి) ఈ దేవాలయ నిర్మాణం, అభివృద్ధికి ఎంతో కృషి చేయడమే కాక ఒక పరిపూర్ణమైనఆలయాల సముదాయంగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఆ తర్వాత ఆ దేవాలయ నిర్వహణను విశాఖకు చెందిన శారదాపీఠం అధిపతి స్వరూపానందస్వామీజీకి ఆశ్రమాన్ని అప్పగించారు. ఆ సమయంలోనే రాష్ట్ర విభజన సరగడంతో అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో స్వామీ జీకి మంచి సన్నిహిత సంబంధాలుఉండడంతో ఈ బాధ్యతలు అప్పగించారని అప్పటి విషయం తెలుచుకుని కొందరు సినీ ప్రముఖులు వ్యాఖ్యానించారు. అప్ప టి నుండి సినీ రంగం నుండి ఎవరో ఒకరు పెద్దగా ఉండి దైవసన్నిధానం వ్యవ హారాలు చూస్తున్నా దేవాలయ నిర్వహణ, పూజలు, ఉత్స వాలు తదితర దైవ కార్యక్రమాలు స్వరూపానంద స్వామీజీ ఆశ్రమం నుండివచ్చే ఆదేశాలకు అనుగు ణంగానే జరుగుతున్నాయి. ఇలాంటి నేపధ్యంలో స్వామీజీ ఇపుడు పూర్తిగా డిఫెన్స్‌లో పడిపోయారు. ఆంధ్రలో ప్రభుత్వం మారడం, తెలంగాణాలోకూడా అంతకు ముందే తనకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వం అధికారంలోకి రాకనోవ డంతోఇంతకాలం స్వామీజీ ఏం చేసినా కిక్కురుమనకుండా ఉన్న కొందరు సినీ పెద్దలుస్వామీజీ నుండి దేవాలయ బాధ్యతలు వేరు చేయడానికి పథకం రూపొం దించారనివిశ్వసనీయ సమాచారం. దీంతో దైవసన్నిధానాన్ని కూడా స్వరూపా నంద పీఠం నుంచి తప్పించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నేత, నటుడుమురళీమోహన్ దేవాలయ ప్రధాన బాధ్యతలను చూస్తున్నారు. దీనిలో భాగంగానే ఇటీవలసమావేశమైన కొందరు సినీ పెద్దలు ముందుగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళాలని తీర్మానించి అందుకు అనుగుణంగా ముందుకు పోవాలని తీర్మానించుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం మొత్తం గత ప్రభుత్వ హయాంలో జరగడంతో ముందుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఆ తరువాత కార్యాచరణ మొదలు పెట్టాలని కొందరు సినీ పెద్దలు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

## విద్యుత్ లైన్ క్లియరెన్స్‌ల సమస్యను పరిష్కరించండి

**సిఎండి ముషారఫ్ ఫరూఖీకి ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి**

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:**

విద్యుత్ లైన్ల క్లీయరెన్స్ (ఎల్‌సి)ల సమస్య పరిష్కరించాలంటూ తెలంగాణ ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టిజిఎస్పీడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీని కోరారు. ఈమేరకు మంగళవారం తెలంగాణ ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ కందుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం మింట్‌కాంపౌండ్‌లోని కార్పొరేట్ కార్యాలయంలో సిఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వారం, పదిరోజులకు ఒకసారి ఎల్‌సిలు ఇవ్వడంతో విద్యుత్‌డెవలప్‌మెంట్ పనులు ఆగిపోతున్నాయని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లకు చార్జింగ్ చేయడం కష్టంగా మారుతుందన్నారు. విద్యుత్ సంస్థలకు కోట్ల రూపాయలు చెల్లిస్తున్నా ఎల్‌సిలు సరిగా ఇవ్వనికారణంగా కాంట్రాక్టర్లు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరిగిన సంస్థలకు బిల్లుల రూపంలో రావాల్సి న ఆదాయం పెరగడం లేదన్నారు. డిస్కంపరిధిలో రోజు వేలసంఖ్యలో కొత్తవిద్యుత్ కనెక్షన్ల జారీ, వందల సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్ల ఛార్జింగ్‌లు చేయాల్సి ఉన్నా ఎల్‌సిలు లేనికారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నా యని తెలిపారు. తమ సమస్య విన్న సిఎండీ సానుకూలంగా స్పందించారని త్వరలో ఎల్‌సి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సిఎండీని కలిసిన వారిలో జీవన్‌రెడ్డి, నాగయ్య, సల్లావొద్దీన్, మహేందర్, మహేష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, ఆకుల సత్యం, ప్రదీప్, శ్రీనివాస్ రావు, ఉదయ్, నవీన్, శాంతాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నాం

**-గోపాల మిత్ర జేఏసీ కన్వీనర్ మారబోయిన రవీందర్ ముదిరాజ్**

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక శాఖ నూతన డైరెక్టర్‌గా నియమితులైన గోపి, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌ను నియమించడంపట్ల గోపాలమిత్ర జేఏసీ కన్వీనర్ మారబోయిన రవీందర్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేర కు మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమితులైన అధికారుల ద్వారా తమసమస్యలు పరిష్కరించబడుతాయని ఆశిస్తున్నామని వారికి గోపాల మిత్రులందిరి తరపున శుభాకాంక్షలు తెలుపుతన్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గోపాలమిత్రుల సమస్యల పరిష్కారానాకి చర్యలు తీసుకోవాలని తగు విజ్ఞప్తి చేశారు.

## బేఖప్ పేరుతో నూతన వెబ్‌సైట్ ప్రారంభం..

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:**

హెర్బల్ ఉత్పత్తుల సంస్థ మూన్‌స్పాజిరిక్ ఫార్మా తన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించడానికి బేఖప్ పేరుతో నూతన వెబ్‌సైట్ ప్రారంభించింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ఫౌండర్ షుజాఖాన్ వెబ్‌సైట్‌ను ప్రారంబించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా ఈస్పాజిరిక్ మందులను తాము పేషెంట్లకు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చిన్నతరహా పరిశ్రమగా ఉన్న ఈఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయిండచం ద్వారా మరింత మంది రోగులకు ఉపయోగకరంగా ఉండేలా ఈవెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈస్పాజి రిక్ మందులు ప్రస్తుతం చర్మ, రేశాల సంరక్షణ కోసం వినియోగిస్తున్నామని, త్వరలో మరిన్ని వ్యాధులకు స్పాజిరిక్ తరహా మందులను ప్రజలకు అందుబా టులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చార్మినార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నుంచి షెర్కోటి స్ప్రే

**హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:**





చార్మినార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నుంచి షెర్కోటి స్ప్రే ఎగ్జిబిషన్ నిర్వహించిన దృశ్యం

హైదరాబాద్‌లో ప్రారంభమైన చార్మినార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంస్థ వారు తయారు చేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరి నుంచి దృష్టిని ఆకర్షించింది. దేశంలోనే తనదైన ముద్ర వేసిన ఈ సంస్థ నగరంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో సంస్థ తయారు చేసిన రోలర్, బ్రష్, హార్డ్‌వేర్, స్ప్రే పెయింట్ ఇతర వస్తూవులను సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ప్రశంసించారు. ఈ సంస్థ నుంచి వెలువడిన షెర్కోటి స్ప్రే పెయింట్‌ను గత సంవత్సరం మార్కెట్‌లో విడుదలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం షెర్కోటి స్ప్రే దేశీయ మార్కెట్‌లో ఎంతో ప్రాచుర్యం పొందింది. ఎగ్జిబిషన్‌కు వచ్చిన ప్రజలు తమ ఉత్పత్తులను ప్రశంసిస్తూ విదేశాల నుంచి బ్రష్, రోలర్, ముడిసరుకులను దిగుమతి చేసుకోవాల్సి న చోటే నేడు తమ సంస్థ ఉత్పత్తులను తయారు చేస్తూ 'మేక్ ఇన్ ఇండియా'కు మరింత ఊతం ఇచ్చేవిధం గా ముందుకు సాగుతోందని నిర్వాహకులు వెల్లడించారు. త్వరలో దేశవ్యాప్తంగా మార్కెట్‌లో షెర్కోటి స్ప్రే అన్ని రకాల పెయింట్ పేరుతో అన్నిరకాల పెయింట్ లు అందుబాటులోకి రానుంది.

## మహాపండితుడు తిరుమల రామచంద్ర

### -త్యాగరాయ గానసభలో తిరుమల రామచంద్ర సంస్మరణ సభ

చిక్కడపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:భాషావేత్తగా, పరిశోధకుడిగా, విమర్శకుడుగా, పత్రికా రచయితగా, వ్యాసకర్తగా, పండితుడుగా, స్వాతంత్ర్యసమరయోధుడుగా, బహుభాషాకోవిదుడుగా సుప్రసిద్ధులు తిరుమల రామచంద్ర అని విశ్వసాహితీ సంస్థ అధినేత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బి.జయరాములు అన్నారు. మంగళ వారం ఎందరోమహానుభావులు మధురస్మృతుల కార్యక్రమంలో భాగంగా చిక్కడ పల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళవేదికలో ప్రముఖ సాహితీ వేత్త, కవి, రచయిత, పరిశోధకులు తిరుమల రామచంద్ర సంస్మరణ సభ గానస భ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. జయరాములు మాట్లాడుతూ తిరుమల రామచంద్ర తెలుగు భాషా వికాసానికి, పత్రికారంగానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. 'పరిశోధక్', 'పరిశీలక్', 'తాతాచార్య', 'జిజ్ఞా సువు', 'ప్రయాణికుడు', 'ప్రేక్షకుడు' లాంటి కలం పేర్లతో అనేక గొప్ప గొప్ప వ్యాసాలను రాసి మంచి పేరును ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నారన్నారు. మరీముఖ్యంగా ఈ ప్రపంచంలో ఆయన ఒక అద్వితీయుడని, భాష, వ్యాకరణం, సాహిత్యం, లిపి విజ్ఞానం, సంస్కృతి వికాసం, తులనాత్మక భాషా శాస్త్రం లాంటి అనేక అంశాల్లో అసాధారణ ప్రతిభాశాలి తిరుమల రామచంద్ర కీర్తిని గడించా రన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ 1987లో తిరుమల రామచంద్ర రచించిన 'మూడు వాఙ్మయ శిఖరాలు అనే గ్రంథం చాలా విలువైందని, భాషా, సాహిత్య విమర్శ రంగాల్లో విశేషంగా కృషిచేసిన ముగ్గురు మహనీయులైన మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకరశాస్త్రి, నిడుదవోలు వేంకటరావుల గురించి ఆయన పుస్తకంలో వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులుఉ జయసూర్య, గానసభ పాలకమండలి సభ్యురాలు గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన " బాల గాన గంధర్వులు "



కార్యక్రమానికి హాజరైన గాయకులు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:**

ప్రముఖ సినీగాయకులు స్వర్గీయ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యంను నివాళిగా నగరం లో మ్యాజిక్ 106.4 ఎఫ్ఎం ఆధ్వర్యంలో బాలగాన గంధర్వులు -సీజన్4 ఫైనల్స్‌ను నిర్వహించారు. కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్ వేదికగా జరిగిన ఈపోటీలో గ్రాండ్ ఫినాలే అత్యతంత అద్భుతంగా జరిగింది. సంగీత దర్శకుడు రూబెన్స్ ప్రముఖ గాయకుడు సాయిచరణ్, హరిని ఇవటూరి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. బాలసుబ్రహ్మణ్యం జయంతిరోజు మొదలుపెట్టిన ఈసంగీత పోటీల్లో కొన్ని వందల మంది 15ఏళ్లలోపు బాలబాలికలు పోటీపడగా, వారిలో మొదటి 5మందిని ఎంపిక చేశారు. ఈసందర్భంగా చిన్నారి బాలల పాటల పోటీ అధ్యంతం జనరంజకంగా మారింది. తొమ్మిదేళ్ల "విశ్వదత్త" తనఅద్వితీయ ప్రతిభతో అందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసి విజేతగా నిలవగా రెండోస్థానంలో లిఖిల, మూడోస్థానంలో శ్రీవైష్ణవి నిలించారు. కార్యక్రమంలో రూబెన్స్, హరిణి, సాయిచరణ్ కూడా కొన్నిపాటలు పాడి అందిరినీ ఉర్రూతలూగించారు. ఆర్‌జెలు నాని, రవళి, ప్రతీక, సంగీత తమ వ్యాఖ్యానంతో అలరించారు. ఈకార్య క్రమంలో ఎఫ్ఎం ప్రతినిధిఉలు ఆర్జేషివ్, బద్రినాథ్, ధీరజ్, కృష్ణమోహన్, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసేవారికి గుర్తింపు : దానం నాగేందర్



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తొలుపునూరి కృష్ణగౌడ్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి దానం నాగేందర్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించే వారికి తగ్గిన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తొలుపు నూరి కృష్ణగౌడ్ మర్యాదపూర్వకంగా మంగళవారం దానం నాగేందర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ తొలుపునూరికి శాలువతో సత్కరించి అంబర్‌పేట సెగ్మెంట్లో పార్టీ కోసం మరింత పనిచేయాలని సూచించారు. తొలుపునూరి కృష్ణగౌడ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు, మాజీ మంత్రి దానం నాగేందర్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహిన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కష్టపడి, వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, లేబర్ బోర్డు మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణం, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగంటి దిలీప్ నేత, నరేష్‌గౌడ్, శ్రీమన్‌గిరి పాల్గొన్నారు.

## నవ్యతలో ఆధునిక కవులు ముందున్నారు

### -తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

**నాంపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :**

నవ్యతలోనూ ఆధునిక కవులు ముందు వరుసలో ఉన్నారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు పరిణతవాణి శీర్షికన నిర్విరామంగా కొనసాగిస్తున్న 65ఏళ్లప్రాయం దాటిన ప్రఖ్యాత కవిపండితులు, ప్రముఖుల స్వీయసాహిత్య జీవిత విశేషాల ఉపన్యాస పరంపరలో తిలక్‌రోడ్ తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి, అనువాదకుడు వై.ముకుందరామారావు స్వీయ సాహిత్య జీవిత విశేషాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సభకు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతం పలికారు. అనంతరం పరిణతవాణిలో వక్తగా వై.ముకుంద రామారావు తన సాహిత్య విశేషాలను వివరిస్తూ 1911 నుండి నోబెల్ బహుమతి గ్రహీతల కవితలను అనువదించానని, అందులో 13మంది మహిళా కవులున్నారని అన్నారు. వలసపోయిన మందహాసం కవితా సంపుటి మొదలుకొని ఇప్పటివరకు 8 కవితా సంపుటాలను వెలువరించినట్లు తెలిపారు. అదేగాలి రచనలో 2వేలమంది, అదేనేల గ్రంథంలో 3వేలమంది కవులను పరిచయం చేసినట్లు వివరించారు. అంతేకాక మౌలిక కవిత్వం, అనువాదాలపై అనేక గ్రంథాలలో పరిచయ వ్యాసాలూ వ్రాసినట్లు చెప్పారు. చివరిగా శివారెడ్డి, చెన్నయ్య, సిల్మానాయక్‌లు ముకుంద రామారావును ఘనంగా సత్కరించారు.

**బహుజన సాహిత్యం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది**

**చిక్కడపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:** బహుజన సాహిత్యం ద్వారానే పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ కలలుగన్న రాజ్యం సిద్ధిస్తుందని ప్రముఖ కవి, గాయకులు దరువు ఎల్లన్న పేర్కొన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమి(బిఎస్ఏ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రాష్ట్ర సదస్సు ఎం.ఎం.గౌతమ్ అధ్యక్షతన జరిగింది. గౌరవ అతిథిగా హాజరైన అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమి 27 రాష్ట్రాలలో, 8 దేశాలలో విస్తరించి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి దక్షిణభారత కార్య దర్శి ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ పిఎన్.వరప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, మామిడిపల్లి బాపయ్య, తాటికొండ ఐలయ్య, బాదె వెంకటేశం, పానుగంటి రాజలింగం, బుర్రి వెంకన్న, నీరుడు కృష్ణ, వంగ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్ళిన వ్యక్తి అదృశ్యం..

**నేరేడ్‌మెట్ జూన్25 ప్రభాతవార్త:** ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మె ట్ పోలిస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ పోలిస్‌స్టేషన్ పరిధిలోని రేణుకానగర్‌లో నివాసముంటున్న కొమ్మరా జుల మల్లయ్య(75) ఈ నెల 24వ తేదీనా ఉదయం 11గంటల సమయానికి మధు రానగర్‌లోని ఆసుపత్రికి వెళుతున్నానని చెప్పి వెళ్ళాడు. సాయంత్రం అయిన ఇంటి కి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తెలిసిన, బంధువులకు ఫోన్ చేసినా వివరాలు తెలియకపోవడంతో నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసా రు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## బాచుపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత..

**నిజాంపేట్, జూన్ 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచు పల్లి శ్రీసాయి నగర్ డబుల్ బెడ్‌రూమ్ సమీపంలో సర్వే నంబర్ 186 ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. గత కొంతకాలంగా కొంతమంది కబ్జాదారులు అక్రమంగా స్థలాలను ఆక్రమిం చి యధేచ్ఛగా నిర్మాణాలు చేపట్టడం పట్ల అనేక విమర్శలకు తావునిచ్చింది. దీనికి దీటుగానే రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఇక్కడ వెలసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. వారి కూల్చివేతలకు సవాలు విసురుతూ కబ్జాదారులు రాత్రికి రాత్రే బెసిమెంటున్న నిర్మాణాలు చేపడుతూ విలువైన ప్రభుత్వ స్థలాలు మాయం చేస్తున్నారు. దీంతో పలువురు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో బాచుపల్లి మండల తాసిల్దార్ పూల్‌సింగ్ ఆదేశాల మేరకు ఆర్ఐ కవితారెడ్డి సమక్షంలో మంగళవారం 15 అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. మరోసారి ప్రభుత్వ చరట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి



కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని రిజిస్ట్రార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఓ.యూ జేఏసీ, టీఎస్ జాక్ నేతలు

**తార్నాక, మే 25 ప్రభాతవార్త:** కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కోదాడ అనుబంధ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ జెన్‌టీయూ రిజిస్ట్రాన్‌కు ఓ.యూ జాక్, టీఎస్ జాక్ నేతలు మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఫోర్జరి డాక్యుమెంట్లు, సంతకాలతో నాలా సర్టిఫికెట్ సృష్టించి 2007లో ఏఐసీటీఈ, జెన్‌టీయూ గుర్తింపు కోసం ధరఖాస్తూ చేసి 2008 నుంచి ఇప్పటి వరకు అధికారుల అండదండలతో నడుపుతున్న సదరు కళాశాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని టీఎస్‌జేఏసీ చైర్మన్ బట్టు శ్రీహరి నాయక్, శివరాత్రి ప్రశాంత్, తూము నవీన్ యాదవ్ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఓ.యూలో మాట్లాడు తూ ఎఫ్ఎఫ్‌సీ రిపోర్టుల ఆధారంగా ప్రొఫెసర్లు, అధికారులు కళాశాల యాజమా న్యంతో కుమ్మకై వాస్తవాలను దాచి కోట్ల రూపాలయలకు ఆశపడి ఈ విద్యాసంవత్స రానికి కూడా గుర్తింపు ఇవ్వబోవడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. రిజిస్టర్ కాని డాక్యుమెంట్ల నెంబర్లు కళాశాల వారు సృష్టించి పది ఎకరాల ఇరవై తొమ్మిది గుంట భూమి కలదని నాలా సర్టిపికెట్‌ను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. అధికారులకు సమర్పించిన వాటిని దాచి పెట్టి నేటికి ఒరిజినల్ సర్టిఫికెట్లను జెఎన్ టీయూకి చూపించడంలేదన్నారు. జెఎన్‌టీయూ రిపోర్టులో ఉన్నది యాజమాన్యం ఒరిజినల్ నేటికి ఇవ్వలేదని పేర్కొంటూ అధికారులు తమ నివేదికలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్‌కు సమర్పించారని వారు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం కూడా అనుమతి పొడగింపుకై ఎఫ్ఎఫ్‌సి తప్పుడు నివేదిక ద్వార ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నా మని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని వాస్తవాలను దాచిపెట్టక సదరు కళాశాల గుర్తింపును రద్దు చేయాలని లేనిచో భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు భాధ్యత వహించాలని విద్యార్థి సంఘాలుగా తాము డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లకుపతి నాయక్, తాడెం రాజేష్ పాల్గొన్నారు.

**యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ప్లాంటేషన్ డ్రైవ్**

**తార్నాక, జూన్ 25 ప్రభాతవార్త :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ క్యాంపస్‌లో గ్రీన్ కవర్‌ను పెంచే లక్ష్యంతో మంగళవారం అధ్యాపకులు, భోధనేతర సిబ్బంది, రీసర్చ్‌స్కాలర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాములు భర్తేను పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం పలు మొక్కలను నాటినట్లు పరిశోధక విద్యార్థులు నాగరాజు చక్రవర్తి, మహేష్, మారం శ్రీనివాస్, సారిక, సంగీత పేర్కొన్నారు. క్యాంపస్‌లో గ్రీన్ కవర్‌ను పెంచడం, పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థుల్లో మరింత అవగాణ కల్పిం చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎం. గంగాధర్, వి.సుధ, చెన్నప్ప, కృష్ణ చైతన్య, జి.నరేష్ రెడ్డి, వై.జాంగీర్, కవితా దేవి, ఎ.ప్యాట్రిక్, డా.కె.శ్రీనివాస్, డా. విద్యాసాగార్ రావు, డా. శ్రీనివాస్ రావు. డా.వి.సమున్నత, డా.తిరుపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

**చార్మినార్, జూన్ 24 ప్రభాతవార్త :** వివాహం జరిగిన ఓ మహిళతో అక్రమ సంబం ధం కొనసాగిస్తున్న ఓ లారీ డ్రైవర్ దారుణ హత్యకు గురైన కేసులో ఫలక్ నుమా పోలీసులు మంగళవారం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించా రు. ఫలక్‌నుమా ఏసిపి బి.వై.స్వామి ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. హసన్‌నగర్ ప్రాంతానికి చెందిన జాకీర్ అలీ (29) ఓ ప్రైవేట్ ఆయిల్ ట్రాన్స్‌ఫోర్టులో డ్రైవర్. కాగా జాకీర్ అలీ మహిళ తో ఐదు సంవత్సరాలు నుంచి ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చిరెడ్డినగర్‌కు చెందిన 40 సంవత్సరాలు వయస్సుగల వివాహితతో అక్రమ సం బంధం పెట్టుకుని ఆ మహిళను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. వివాహిత నగరంలోని ఈస్ట్ మారేడ్ పల్లిలో నివాసం ఉంటున్న తన సోదరుడైన షఫీకి ఈ విషయం తెలిపింది. కాగా షఫీ పలు మార్లు జాకీర్ అలీని హెచ్చరించినప్పటికి అతనిలో మార్పు రాలేదు. జాకీర్ అలీ ఈ నెల 21వ తేదీ శుక్రవారం అర్ధరాత్రి అచ్చిరెడ్డినగర్‌లోని వివాహిత ఇంటికి వచ్చాడు. జాకీర్ అలీ షఫీల మధ్య గొడవ జరి గింది. షఫీ ఎదురుగానే జాకీర్ అలీ ఆమహిళపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో కోపంలో షఫీ తన బావ హాజీ పాషా సహాయంతో జాకీర్ తలపై ఇనుప పైపు, గడ్డ పారతో కొట్టడంతో జాకీర్ అలీ స్పృహ తప్పి పడి పోయాడు. ఇద్దరు కలిసి స్కిపింగ్ తాడుతో జాకీర్ అలీ మెడను లాగటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. లారీ డ్రైవర్ హత్య కేసులో పోలీసులు మంగళవారం షఫీ (31), అతని బావ మహ్మద్ హాజీ (42)లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మహిళ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ట్యాంకర్‌ను ఢీ కొన్న జిహెచ్ఎంసి చెత్తలారీ...**

**బేగంపేట జూన్ 25, ప్రభాతవార్త**

బేగంపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ముందు ప్రధాన రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను జీహెచ్ఎంసీ చెత్త లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్యాంకర్, వెనుకభాగం, చెత్తలారీ ముందు భాగం కొంతమేర దెబ్బతి న్నాయి. అయితే ఈ సంఘటన మంగళవారం ఉదయం గం 6ల సమయంలో చోటు చేసుకోవడం, పెద్దగా ట్రాఫిక్ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించేందుకు అందుబాటులో ఉన్న ఓ క్రేన్‌ను తీసుకు వచ్చి వాటిని తొలగించే ప్రయత్నం చేయగా క్రేన్ సరిగా పనిచే యక పోవడంతో ఆ ప్రయత్నం విఫలమైంది. అనంతరం మరో వాహనం తెచ్చి వాహనాన్ని అక్కడి నుంచి తొలగించారు. ఎవరికీ గాయాలు కాకపోవడం ట్రాఫిక్ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది.

## బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది కెసిఆరే : ఎమ్మెల్యే తలసాని

**అడ్డగుట్ట, జూన్ 25 ప్రభాతవార్త:** అషాడమాస బోనాల ఉత్సవా లకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకు వచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లి లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలను నాటి ముఖ్య మంత్రి కేసిఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించిం దని ఆయన గుర్తు చేశారు. ఈ బోనాల ఉత్సవాలను ఎంతో ఘ నంగా జరుపుకోవాలన్న ఉద్యేశంతో ప్రభుత్వ, ప్రైవేట్ దేవాలయా లు తేడా లేకుండా అన్ని దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిం చిందన్నారు. వచ్చే బోనాల ఉత్సవాలకు అదే మాదిరిగా బోనాల ఉత్స వాల నిర్వాహకులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : జంపనప్రతాప్**

**కంటోన్మెంట్, జూన్ 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధి లోని వివిధ వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవం తు కృషి చేస్తామని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం 1వ వార్డు బోయిన్‌పల్లి, బాపూజీ నగర్ పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే శ్రీగణే ష్, సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

**బోనాల ఉత్సవాలకు రూ.20 కోట్లు నిధులు విడుదల చేయాలి : జంపనప్రతాప్**

బోనాల ఉత్సవాలకు కంటోన్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు నిధులు విడుదల చేయాలని కంటోన్మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ కంటోన్మెంట్‌లో ఉన్న వివిధ అమ్మవారి దేవాలయాలన్నింటి కి బోనాల వేడుకలు జరుపుకునేందుకు నిధుల విడుదలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



నేషనల్ అవార్డు గ్రహీతనరసింహులును సన్మానిస్తున్న వార్డెన్ రవి

## నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన స్టార్టప్ ఇండియా సంస్థ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కొట్టారి నరసింహులను నారాయణఖేడ్ బాలుర సమీకృత హాస్టల్ వార్డెన్ రవి మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆనంద్, చిరంజీవి ఉన్నారు.

## జోనల్ కమిషనర్‌ను సన్మానించిన కార్పొరేటర్



జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ గచ్చిబౌలిలోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రెడ్డిని రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపేందర్‌రెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో కార్పొరేటర్ పుష్పనగేష్ మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలమొక్కను అందించారు. రామచంద్రాపురం డివిజన్‌లోని సమస్యలను ఆమె కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సండే మార్కెట్ బస్సు రూట్‌లో మిగిలిపోయిన సిసిరోడ్డు పనులు, హిందూ శ్మశానవాటికలో అభి వృద్ధి, సంటర్ డీవైడర్, డివిజన్‌పరిధిలోని ఆయా కాలనీల్లోని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకుపోయారు. సమస్యల పరిష్కారానికి కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ పుష్పనగేష్ వివరించారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం



పదవీవిరమణ పొందిన రంగారావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**చౌటకూరు, జూన్ 25, ప్రభాతవార్త:** బీహెచ్‌ఈఎల్‌లో సీనియర్ టెక్నీషి యన్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన బొమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన భోల రంగారావును మంగళవారం ఘనంగా సన్మానిం చారు. మంగళవారం బీహెచ్‌ఈఎల్‌లోని రంగారావు నివాస గృహంలో కుటుంబ సభ్యులు సుజాత, ప్రవీణ్, స్నేహ, మహేష్, మాజీ సర్పంచ్, విశ్రాంత వార్డెన్ భోల లక్ష్మీబాయి, పాండురంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో రంగారావు దంపతులను ఘనంగా సన్మానించారు. గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్ ఆధ్వర్యంలో రంగారావు దంపతులను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, జైసింగ్, మాజీ ఎంపిటిసి సభ్యులు సుదర్శన్, సుధీర్, రామన్న, గణపతి, బాబులాల్, సంతోష్, కిరణ్, ఆకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్



మాట్లాడుతున్న నామ రవికిరణ్

**జహీరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపించారు. మే నెలకు సంబంధించిన పించను జూన్ 25 తారీఖు దాటినా చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలుపై దృష్టిని సారించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేయకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో పార్టీ ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు కనుకుంట్ల శ్రీకాంత్, నరేష్‌రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరావాలి

**చేర్యాల, జూన్ 25,ప్రభాతవార్త :** తెలంగాణ తొలి అమరుడు, రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు కురుమలు తరలిరావాలని జనగామ పట్టణ గౌరవఅధ్యక్షులు మోటె శ్రీశైలం అన్నారు. మంగళవారం పట్టణంలోని బీరప్ప దేవాల ఆవరణలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం శ్రీశైలం మాట్లా డుతూ దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జూలై4న జనగామ పట్టణం లోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణకు చేర్యాల ప్రాంతం నుండి కురుమ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా అలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు కంచె రాములు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దయ్యాల శ్రీనివాస్, మేండ్రు వైకుంఠం, కర్రె రాములు, చేర్యాల ప్రాంత కురుమ సంఘం నాయకులు శెవల్ల రాజయ్య, అందె బీరయ్య, అందె నానిబాబు ,అందె అశోక్, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, ఈరి భూమయ్య, శెట్టె ఒజయ్య, నంగి కనకయ్య, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె ఎల్లయ్య, కర్రె రవి, బండారి అంజయ్య, బండారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న కురుమ సంఘం నాయకులు

# వర్షాకాలం..వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రేగోడ్, జూన్ 25, ప్రభాతవార్త:** వర్షాకాలంలో వాధ్యులు ప్రబలుతాయని, అందుకు వైద్యులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన రేగోడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని రికార్డులను కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రి పరిసరాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ముందస్తుగా సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. తమ పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.



రేగోడ్ పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర రాహుల్ రాజ్

ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటిక అప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు ఉన్నారు.



సిద్ధివినాయకుడిని దర్శించుకుంటున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే

## సిద్ధివినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, జూన్ 25, ప్రభాతవార్త:** మండలంలోని రేజింతల్ గ్రామ శివారు లోని స్వయంభూవు శ్రీ సిద్ధివినాయక ఆలయాన్ని మంగళవారం అంగారక సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డిని అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలకగా ఆలయం లో అర్చకులు మోహన్‌రావు జ్యోషి వేదమంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోహన్‌రావు జ్యోషి ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఎమ్మెల్యే వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పండరిరెడ్డి, రాంచెందర్, ఈశ్వరప్ప, వినోద్ పాటిల్, శంకర్ ముదిరాజ్, బి రాజు, అశోక్ డీలర్ తదితరులు ఉన్నారు.

## రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా

సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాయకులు

**హుస్నాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** రైతుల అభిప్రాయం మేరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే రైతు భరోసా, రుణమాఫీ జరుగుతాయని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి నాగేశ్వర్‌రావు రైతుల అభిప్రాయం మేరకు నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్నారు. ఎంత భూమి ఉన్నవారికి రైతు భరోసా ఇవ్వాలి, రుణమాఫీ ఎంతమందికి లబ్ధిచేకూర్చాలనే అంశాలపై చర్చించి రైతుల అభిప్రాయాలు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చందు, కౌన్సిలర్లు పున్న లావణ్య సది, వల్లపు రాజు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**చిన్నకోడూరు, జూన్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగాపూర్ అంగన్‌వాడీ కేంద్రం-1లో మంగళవారం బరువుల మేళా నిర్వహించారు. గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నారుల బరువులు తీసి బరువుల ఆవశ్యకతపై వివ రించారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్నేహ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టి కాహారం అందించాలన్నారు. నిత్యం ఎత్తు, బరువు చూడాలన్నారు. బరువు తగ్గకుండా మంచి అహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం పిల్లలకు అందించాలన్నారు. పాలు, పండ్లు, గుడ్లు, ఆకు కూరలు తినిపించాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం యాదమ్మ, అంగన్ వాడీ టీచర్ శారద, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు పాటుపడాలి

**గజ్వేల్ టౌన్, జూన్ 25 (ప్రభాతవార్త):** మాదకద్రవ్యాల వల్ల సమాజంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వాటిని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని గజ్వేల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాయ్స్ ఎడ్యుకేషన్‌హబ్‌లోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు కె.వెంకన్న, పి.వాసుదేవరెడ్డి, ఆర్.సందీప్, పి.ప్రవీణ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు



అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ నాని

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**జోగిపేట, జూన్ 25, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కౌన్సిలర్ కొర బోయిన నాగరాజు(నాని) మంగళవారం ప్రారంభించారు. 14వ ప్రణాళిక సంఘం నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.8లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సి పాలిటీలో 12వ వార్డును ఆదర్శమైన వార్డుగా తీర్చి దిద్దాలన్నదే లక్ష్యమని కౌన్సిలర్ నాని తెలిపారు. అందులో భాగంగా పారిశుధ్యానికి మొదటి ప్రాధా న్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తిరుపతి, మాజీ కౌన్సిలర్ శరత్‌బాబు, వార్డు ప్రజలు ఊస నాగరాజు, శ్రీశైలం, పిరగారి ప్రభు, డాకూరి పాపయ్య, మల్లేశం, వెంకటేశం, రాజు, యాదగిరి, శ్రీనివాస్, విఠల్, శివకళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



18వ వార్డులో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, జూన్ 25 (ప్రభాతవార్త):** సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి కాంట్రాక్టర్‌కు సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులను, అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే సిసి రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వారి వెంట మున్సిపల్ ఏఈ శ్రీధర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**మర్కుక్, జూన్ 25 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలకేంద్రం మర్కుక్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో మంగళవారం ఎస్ఐ మధుకర్‌రెడ్డి డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి నివారణ మార్గాలపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు పోలీస్ శాఖ తరపున సర్టిఫికెట్లను అందించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల జోలికి ఎవరూ పోవద్దని, వాటి జోలికి వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కస్తూర్బా విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ మధుకర్‌రెడ్డి

# మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సిద్దిపేట అర్బన్, జూన్ 25, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవా ణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పుర స్కరించుకొని త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యం లో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీ లను నిర్వహించారు. సీపీ అనురాధ ఆదేశాల మేరకు మిట్టపల్లి, ఎన్సాన్‌పల్లి, వికాస్ గురుకుల పాఠశాల ల్లో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు.

**బెజ్జంకిలో...**

మంగళవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేకదినోత్సవం సందర్భంగా మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడటం వలన కలిగే అనర్థాలు, నష్టాలపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. విద్యార్థుల చేత మాదకద్రవ్యాలు,మత్తు పదార్థం వలన కలిగే



కొమురవెల్లిలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

అనార్థాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

**కొమురవెల్లిలో...**

మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవా ణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సీపీ డా॥అనురాధ ఆదేశాల మేరకు కొమురవెల్లి ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కొమురవెల్లి విద్యార్థు లకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు నివారణ మార్గాలుపైన వ్యాస రచన పోటీలు, డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వ హించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు బానిస కావొద్దని అవగాహన కల్పించారు. పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ సర్టిఫికెట్లు అందిం చడం జరుగుతుందన్నారు.

## సిద్ధివినాయకుడి ఆలయంలో అంగారక సంకష్టహర చతుర్థి పూజలు

**న్యాల్‌కల్, జూన్ 25 ప్రభాతవార్త :** మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీసిద్ధివినాయక ఆలయం మంగళవారం అంగా రక సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అర్చకులు మోహన్ రావు, వినోద్, ప్రకాశ్, వెంకటేశ్వర జ్యోషి వేదమంత్రాలు వల్లిస్తూ స్వామి వారికి అభిషేకం నిర్వహించి చందన లేపనంచేసి రంగురంగు పూలు, గరఖ తో అందంగా ముస్తాబు చేశారు. ఆలయ ఆవరణలో సిద్ధి బుద్ధి సమేత గణ పతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్ర, జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన స్వామివారిని స్మరిస్తూ ఆలయానికి చేరుకున్నారు. భక్తులకు దాతల సహకారంతో ప్రసాద వితరణ, రాత్రికి అన్నదానం ఏర్పాటు చేశారు.

**వరసిద్ధి వినాయకుడి ఆలయంలో అన్నదానం...**

మండల పరిధిలోని హద్నూర్ గ్రామశివారులో స్వయంభూవుగా కొలు వుండి భక్తులచే పూజలందుకుంటున్న శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో మంగళవారం అంగారక సంకష్టహర చతుర్థి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. గణపతి విగ్రహానికి చందన లేపనం చేసి రంగు రంగు పూలు, గరఖతో అందంగా అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన భజన మండలి భక్తులు భజనలుచేసి స్వామి వారికి పూజలు నిర్వహించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న ఎస్సై దామోదర్

**చేర్యాల, జూన్ 25, ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చేర్యాల ఎస్సై దామోదర్ తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కళా శాలలో మాదకద్రవ్యాల, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినో త్సవం సందర్భంగా పోలీసులు విద్యార్థులకు కార్యక్రమానికి సంబంధించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్సై దామోదర్ మాట్లాడుతూ యువత ఎటువంటి దురలవాట్లకు బానిస కాకుండా సన్మార్గంలో నడిచి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్‌బాబు, కానిస్టేబుల్ వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



కిరణ్‌కుమార్‌రెడ్డితో చేర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చేర్యాల, జూన్ 25, ప్రభాతవార్త :** భువనగిరి ఎంపి చామల్ల కిరణ్ కుమార్‌రెడ్డి ఢిల్లీలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా చేర్యాల మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్య లను పరిష్కరిస్తానని, తనకోసం వచ్చి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. కలిసిన వారిలో చేర్యాల మాజీ జెడ్పీటీసి కొమ్ము నర్సింగరావు, పీఏసిఎస్ మాజీ చైర్మన్ ఉడుముల బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, కో-ఆప్షన్ మెంబర్ ఎండి ఖాజా, తాటి పాములు పరుశరాములు, ఎలుగల రాజు, ఎండి ఖలీల్ పాషా, కీసర నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చాడ

**హుస్నాబాద్ టౌన్, జూన్ 25, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన తొలితరం వైద్యులు బొద్దున రంగయ్యతో పాటు మాజీ ఎంపిపి పూదరి మల్లయ్య భార్య వజ్రవ్వలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రంగయ్యతో చాడకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, నాయకులు అయిలేని సంజీవరెడ్డి, జనగామ రాజ్‌కుమార్, పద్మ, ఎల్లయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులుగా చంద్రయ్య, మల్లిఖార్జునరెడ్డి



అధికార ప్రతినిధులతో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, కార్యకర్తలు

**హుస్నాబాద్ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన సుద్దాల చంద్రయ్యతో పాటు అయిలేని మల్లిఖార్జునరెడ్డిలను నియమిస్తూ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంతో పాటు రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని హుస్నా బాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త బోయిని వెంకటయ్య ప్రమాదవశాత్తు కొద్ది రోజుల క్రితం మృతి చెందగా పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల చెక్కును వారి కుమారుడు బిఆర్ఎస్‌వి చిగురుమామిడి మండల అధ్యక్షుడు బోయిని మనోజ్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.